01ATP09FFF.qxd:01ATP09FFF.qxd 10/08/22 11:40 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 10 ఆగస్టు 2022 పేజీలు : 04

విద్యతోనే గిరిజనుల సర్వతోముఖాభివృద్ధి

సాంప్రదాయ దుస్తులతో కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న గిరిజన బాలికలు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 09, ప్రభాతవార్త ప్రతినిధి: గిరిజనులను అన్నిరకాల సర్వతోముఖాభివృద్ధి చెందాలంటే విద్యతోనేసాధ్యమని, కావున గిరిజనులు విద్యలో ముందంజలో ఉండాలని శ్రీసత్య సాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బీడుపల్లి సమీపంలో గల సంస్కృతి స్కూల్ ఆఫ్ బిజినెస్ ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవంను జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన గావించి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతలు మీదుగా దివంగత ఐఎఎస్ అధికారి శంకర్ చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి, ఎస్టి కమీషన్ సభ్యులు వి.శంకర్‌నాయక్, గిరిజన సంక్షేమ అధికారురి రామ్మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివ రంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఆదివాసిల ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అణగారిన వర్గాలు సామాజిక, ఆర్థిక, రాజకీయంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో రాజ్యాంగ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. గిరిజనుల్లో బాల్యవివాహాలు అరికట్టాలని, ప్రభుత్వం కల్పించే రిజర్వేషన్, వివిధ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యతో పాటు ఆటలపై కూడా శ్రద్ధ చూపాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించడం జరిగుతోందని, ఆదివాసులు ఎలాంటి సమస్యలనైనా తమ దృష్టికి తీసుకువస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. జిల్లాలో గిరిజనుల కుటుంబ అవసరాల కొరకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గోరుముద్ద, బాలసంజీవని, పోషక ఆహార బుట్ట, వంటి ప్రత్యేక వై.ఎస్.ఆర్‌సంపూర్ణ పోషణ పథకాన్ని పట్టిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు వి.శంకర్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా అమలు చేస్తున్న నవరత్నాలు గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయన్నారు. కనీస సదుపాయాలకు నోచుకోని ఆదివాసీలకు ముఖ్యమంత్రి వరాల మూట అందిస్తున్నారని, 100 శాతం గిరిజనుల జనాభా కలిగిన తండాలు, గూడెంలను 165 కొత్త గిరిజన పంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రభుత్వం అక్కడ ప్రజా ప్రతినిధులంతా గిరిజనులు ఎన్నికయ్యేలా జీవో నెంబర్ 560ను తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా గిరిజన కమీషన్ ఏర్పాటు చేశారని, అందులో తాను సభ్యుడిగా కొనసాగుతున్నానన్నారు. గిరిజనులకు ఎలాంటి సమస్య వచ్చినా ఎస్‌టి కమీషన్ అంగా ఉంటుందని, ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన మొహరం సంబరాలు

- జనసంద్రం నడుమ పీర్ల భేటీ
- జలదితో ముగిసిన వేడుకలు

బత్తలపల్లి కూడలిలో భేటీ అవుతున్న పీర్లు

మొహరం వేడుకలను మిద్దెలపై నుండి తిలకిస్తున్న మహిళలు

భేటీ సందర్భంగా కూడలిలో గుమిగూడిన ప్రజలు

బత్తలపల్లి, ఆగష్టు 9 ప్రభాతవార్త

జిల్లాలోనే గూగూడు తరువాత రెండవ గూగూడుగా ప్రసిద్ధికెక్కిన బత్తలపల్లి, వెంకటగారిపల్లి సమీపంలో మంగళవారం వేలాదిగా తరలివచ్చిన భక్తుల నడుమ వివిధ గ్రామాల పీర్లు బేటీ అయ్యాయి. ఈ సంభరాలు జనాల మధిలో అంభరాన్నంటాయి. మొహరం వేడుకలలో చివరి రోజైన 10వ రోజు మండలకేంద్రంలో గంటాపురం, వేల్పుమడుగు, పోట్లమర్రి, రాఘవంపల్లి, ముష్టూరు గ్రామాల పీర్లు బత్తలపల్లి పీర్లతో బేటీ అయ్యాయి. అదేవిధంగా వెంకటగారిపల్లి స్టేజి సమీపంలో మాల్యవంతం, వెంకటగారిపల్లి, లింగారెడ్డిపల్లి, అనంతసాగరం గ్రామాలకు చెందిన పీర్లు బేటీ అయ్యాయి. అంతేకాక మండలంలోని పలు గ్రామాలలో నిలిపిన పీర్లకు ఆయా గ్రామాలలోనే వేడుకలు నిర్వహించారు. మండలకేంద్రంలో జరిగిన వేడుకలలో చిన్నా, పెద్ద, మహిళలనే తారతమ్యం లేకుండా పాల్గొని చిందులు వేయడంతో పాటు పీర్ల బేటీని అనందంతో తిలకించారు. గ్రామాల వారీగా పీర్లు బేటీ అయిన తరువాత బత్తలపల్లిలోని పీర్లమకాన్ వద్దకు వెళ్లి చదివింపులు చేశారు. బేటీ సమయంలో భక్తులు మొక్కుబడుల రూపంలో బెల్లం వుండలను పీర్ల పైకి విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం తెల్లవారుజామునుండే ఆయా గ్రామాలలో ఇంటింటికి తిరిగిన అనంతరం పీర్లను గ్రామ పురవీధులలో ఊరేగించారు. కూడలిలో బేటీని ప్రజలు సమీప మిద్దెలెక్కి తిలకించారు. యువకులు, భక్తులు కేరింతలతో చిందులేశారు. విశేష సంఖ్యలో బేటీని తిలకించడానికి ప్రజలు రావడంతో కూడలి కిక్కిరిసిపోయింది. నాలుగు రోడ్ల కిరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా హిందువులు, ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంతోషాన్ని వ్యక్తం చేశారు. డప్పులు, తప్పెట్లు, ఈలలు, అరుపులతో కూడలి హోరెత్తి పోయింది. భేటీ సందర్భంగా కూడలిలో ఎటువంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా డిఎస్పీ రమాకాంత్ నేతృత్వంలో సిఐ మన్సూరుద్దీన్ ఆద్వర్యంలో బత్తలపల్లి ఎస్ఐ శ్రీహర్ష, పదుల సంఖ్యలో పోలీసులు బందోభస్తు నిర్వహించారు. ఆయా గ్రామాల పెద్దలు జన సందోహాన్ని కట్టడి చేశారు. బేటీల అనంతరం ఆయా గ్రామాలలోని అగ్నిగుండం దగ్గర జంతుబలులు గావించారు. సాయంకాలం పీర్లతో పాటు ప్రజలు అగ్నిగుండం ప్రవేశం చేశారు. అనంతరం పీర్లను విషాద వదనాలతో జలధికి తరలించారు. దీంతో 10రోజులుగా గ్రామాలలో నెలకొల్పిన పీర్ల ఉత్సవం ముగిసింది.

పోట్లమర్రిలో అలావ్ తొక్కుతున్న భక్తులు

ఆదమరిస్తే అంతే సంగతులు.....

- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విద్యాభ్యాసం
- శిథిలావస్థ భవనాలలో విద్యాబోధన
- ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలో తొక్కిన కొన్ని ప్రైవేటు పాఠశాలలు
- నిద్రమత్తులో జోగుతున్న విద్యాశాఖ అధికారులు

శిథిలావస్థ భవనంలో ప్రైవేటు పాఠశాల

రేకులు వేసి గదుల కింద విద్యాభ్యాసం

ఆరుబయట చెట్లకింద చదువుకుంటున్న విద్యార్థులు

కదిరి టౌన్, ఆగష్టు 9, ప్రభాతవార్త

ఆదమరిస్తే అంతే సంగతులు, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని విద్యాభ్యాసం చేసే పరిస్థితులు కదిరి పట్టణంలో చోటు చేసుకుంటున్నాయంటే అతియశోక్తి కాదమో ! చూడడానికి ఒళ్లు గగుర్పాటుకు గురైయ్యే విధంగా ఆ ప్రైవేటు పాఠశాలల నిర్వహణ ఉంటున్నట్లు సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. శిథిలావస్థ భవనాల్లో విద్యాబోధన చేయడమే కాక ఆ భవనాలు ఏప్పుడు కుప్పకూలిపోతాయే పెరుమాళ్ళకెరుక అన్న చందాన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వ్యవహరిస్తున్న తీరు వారి నిండునూరేళ్ళ జీవితం ఫణంగా పెట్టాల్సి వస్తోందన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వ నియమ నిబంధనలు తుంగలోకి తొక్కి ధనార్జనే ధ్యేయంగా కొన్ని ప్రైవేటు పాఠశాల నిర్వహణ ఉంటున్నట్లు తెలుస్తోంది. విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో జోగుతుండడంతో వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న విదంగా తయారైంది. కదిరి పట్టణంలో విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్య ఫలితంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం విచ్చలవిడిగా విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నీలినీడలు కమ్ముకునే విదంగా వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. ఆహ్లాదకరమైన, ప్రశాంత వాతావరణంలోనూ పరిసరాలు అనుకూలంగా అనువైన చోట్ల విద్యార్థిని విద్యార్థులకు విద్యాభోదన చేయాల్సి ఉంటుంది. అయితే ఇందుకు భిన్నంగా శిథిలావస్థ భవనాల్లో సందు గొందుల్లో ఇప్పుడా అప్పుడా కూలిపోయే విధంగా ఉన్న భవనాలు, డ్రైనేజి కాలువల పక్కనే విద్యాభోదన బూత్‌బంగ్లాను తలపిస్తున్న గదులు, కనీసం గాలివెలుతురు కూడా చొరబడకుండా నాలుగు దిక్కులు వెలుతురు కూడా లేని వ్యాపార సముదాయాలకు అనుకుని ఉన్న ఒ చిన్న సందువీధిలో పాఠశాల నిర్వహణ ఎలా చేస్తున్నారో అర్థంకాక తలలు పట్టుకునే పరిస్థితులు నెలకొన్నాయి. కదిరి పట్టణంలోని వలీసాబ్‌రోడ్డులోని ఒ ప్రైవేటు పాఠశాల నిర్వహణ చూస్తే ప్రతి ఒక్కరు ముక్కున వేలువేసుకునే పరిస్థితులు దాపురించాయి. అసలే ఆప్రాంతంలో ముస్లిం మైనార్టీలకు చెందిన పిల్లలు ఉన్నారు. ఆ ప్రైవేటు పాఠశాల అతి సమీపంగా ఉండడంతో మైనార్టీ కుటుంబాలు పిల్లలను చదివించుకోవడానికి ఆ పాఠశాలకు పంపుతున్నారు. ఆ ప్రైవేటు పాఠశాల నిర్వహణ మొత్తం శిథిలావస్థకు చేరుకున్న గదులు గాలి వెలుతురు చొరబడని వాతావరణం ఆ శిథిలావస్థ గదులు ఎప్పుడు కూలిపోతాయే తెలియని ఆయోమయ స్థితిలో పాఠశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నట్లు తెలిసింది. ఆ మారుమూల వీది సందులో ఒ ప్రైవేటు పాఠశాలను నిర్వహిస్తున్నారంటే ఎవరికైనా ఒకింత ఆశ్చర్యం కలగక మానదు. ఎల్‌కేజి నుండి 7వ తరగతి విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. వారికి విద్యను బోధించే ఉపాధ్యాయులు సైతం కనీసం డిగ్రీ కూడా చదవని వారితో పాఠ్యంశాలను బోధిస్తున్నట్లు తెలిసింది. చాలీచాలని గదులు పైకప్పుకు రేకులు, కనీసం కూర్చోవడానికి బెంచీలు కూడా లేకపోవడంతో విద్యార్థులు నేలపై కూర్చోని విద్యను అభ్యసించాల్సిందే కనీసం పిల్లలు మలమూత్ర విసర్జన చేయాల్సి వస్తే దగ్గరలోని వారి ఇల్లకు వెళ్లి తీర్చికోవాల్సి వస్తోంది. బాత్‌రూం, టాయ్‌లెట్లు కూడా లేని సంకట స్థితిలో ఆ పాఠశాల నిర్వహణ ఉండడం కొసమెరుపు దీంతో పాటుగా ఉదయం, సాయంత్రం వేలలో విద్యార్థిని విద్యార్థులు మానసింగా, శారీరకంగా దృఢంగా ఉండడానికి ఆడుకోవడానికి క్రీడా మైదానం లేకపోవడంతో పాటు కనీసం ఉదయం సామూహికంగా అందరూ కలసి ప్రార్థన చేసుకోవడానికి సైతం స్థలం లేకపోవడం గమనార్హం ఎల్‌కేజి నుండి 7వ తరగతి వరకూ విద్యార్థులకు బోధన చేస్తున్నామని చెబుతున్నారు కాని అక్కడ విద్యాబోధన చేసే వారంతా ఇంటర్, డిగ్రీ వరకూ చదివిన వారు మాత్రం చేస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు. వెరసి ఈ పాఠశాల పూరానామందిర్ లాంటి హార్రర్ సినిమాను తలపించే విదంగా గాలి వెలుతురు ప్రసరణ లేకుండా ఎలాంటి వసతి సౌకర్యాలు లేకుండా విద్యాభోదన ఎలా చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి దుర్భర కరమైన, ధుర్భేద్యమైన వాతావరణంలో ప్రైవేటు పాఠశాలలు నిర్వహిస్తున్నా కదిరి పట్టణంలోని విద్యాశాఖ అధికారులు ఆవైపున కన్నెత్తి చూడకుండా ఎలాంటి చర్యలు చేపట్టకుండా ప్రతి ఏడాది ఆ పాఠశాల నిర్వహణకు అనుమతులు మంజూరు చేస్తూ, రెన్యూవల్ ఎలా చేస్తున్నారోనని పలువురు విద్యావేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థిని విద్యార్థులు జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యానికి విద్యాశాఖ అధికారులు కొమ్ముకాస్తున్నారా లేక భారీ ముడుపులు ముడుతున్నాయా లేక నిద్రమత్తులో మునిగి తేలుతున్నారనని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహావేశాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించాల్సి ఉంది.

సంక్షేమ పథకాలను అర్హులకు అందించే దిశగా పని చేయండి

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ఫిర్యాదులను ఆశామాషీగా తీసుకోవద్దు
- సిబ్బందికి సూచించిన ఎమ్మెల్యే అనంత

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, ఆగస్టు 9 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్దిదారునికి ఏదైనా సచివాలయ సిబ్బంది పని చేయాలని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరంలోని 41వ డివిజన్‌లో స్థానిక కార్పోరేటర్ లక్ష్మిదేవమ్మతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. ప్రజలకు మూడేళ్ల పాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజలకు తెలియజేసి ఇదే సందర్భంలో ప్రజల్లో ఇంకా ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అమలు కాకుంటే వారిని గుర్తించేందుకు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. ఇప్పటి వరకు నగరంలోని 17 సచివాలయాల పరిధిలో పూర్తి స్థాయిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి ఇంటికీ వెల్లడం జరిగిందన్నారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందిన సాయం పట్ల అనేక మంది సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రజల నుంచి వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికై ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సచివాలయానికి 20 లక్షల చొప్పున ప్రత్యేకంగా నిధులను విడుదల చేస్తున్నారన్నారు. అయితే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును వార్డు వాలెంటీర్లు సచివాలయ సిబ్బంది రికార్డుల్లో నమోదు చేయాలని ప్రజా ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్య భావన వహించరాదని సూచించారు. ఈ సందర్భంగా స్థానికులు తీసుకొచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, స్థానిక నేతలు, రాధాకృష్ణ, దేవాంగం రామయ్య, సుహాసిని, విజయ్‌లతోపాటు పలువురు నేతలు, అధికారులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యం

- నగర మేయర్ మహ్మద్ వసీం

క్రీడల గురించి మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త

మానిసక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యమని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ 75 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని మంగళవారం సచివాలయ సిబ్బందికి పలు క్రీడా పోటీలను నిర్వహించారు. నగరంలోని పిటిసిలో సచివాలయ సిబ్బందికి నిర్వహించిన కార్యక్రమానికి నగర మేయర్ మహ్మద్ వసీం సలీమ్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి 100 మీటర్లు, 400 మీటర్లు,800 మీటర్లు పరుగు పందెం, స్పీడ్ వాకింగ్ షాట్‌పుట్, డిస్క్ త్రో పోటీలను నిర్వహించారు. సిబ్బంది ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్‌వసీం మాట్లాడుతూ.. నిత్యం పని ఒత్తిడితో ఉన్న సచివాలయ సిబ్బందికి ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం వల్ల వారికి ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు పిఈటిలు, వైసిపి నాయకులు షేక్‌ఖాజా తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సకాలంలో నీరందించాలి

- టమోటా పంటకు గిట్టు బాటు ధరలు కల్పించాలి
- ప్రభుత్వానికి మాజీ మంత్రి పరిటాల సునీత సూచన

టమోటా పంటను పరిశీలిస్తున్న పరిటాల సునీత

రామగిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రస్తుతం వర్షాలు బాగా కురుస్తున్నందు వల్ల చెరువుల, రిజర్వాయర్లలోకి పెద్ద ఎత్తున నీరు చేరిందని, అయితే ఈ నీటిని అధికారులు సకాలంలో పంటలకు విడుదల చేయాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రామగిరి మండలం ముత్యాలపల్లి సమీపంలోని తమ వ్యవసాయ పొలంలో పూజ చేసి వరి పంట సాగును సునీత ప్రారంభించారు. స్వయంగా కూలీలతో కలిసి వరినాట్లు వేశారు. కూలీలతో కలిసి టమోటా పంటను కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలం పనుల్లోనే గడిపారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. తన తండ్రి ఉండి ఉంటే వ్యవసాయ పనులు ఆయన చూసుకునే వారని, ఇప్పుడు ఆ బాధ్యత తనమీద ఉందన్నారు. కూలీలతో కలిసి పనులు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అయితే ప్రస్తుతం

మిగతా 3లో...

02ATP08.qxd:02ATP08.qxd 10/08/22 11:42 PM Page 1

ప్రశాంతంగా మొహరం వేడుకలు

-సందడిగా జలధి ఊరేగింపు

పీర్లను జలధి కోసం ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 9 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం పట్టణంలో మొహరం వేడుకలు మంగళవారం వేడుకగా జరిగాయి. పట్టణంలోని వివిధ పీర్ల మజీదుల్లో కొలువు దీరిని పీర్ల దేవుళ్లను వెండి, బంగారు ఆభరణాలతోనూ, వివిధ రంగుల వస్త్రాలతోనూ అలంకరించి పట్టణ ప్రధాన కూడలి గాంధీ సర్కిల్ వద్ద సమూహంగా చేరాయి. అనంతరం అక్కడి నుండి జలధి ఉత్సవాల కోసం పెద్దఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు కాళ్లకు గజ్జెలు కట్టి, ప్రత్యేక దుస్తులు ధరించిన తప్పెట్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఊరేగింపులో సందడి చేసారు. మొక్కుబడులు ఉన్న భక్తులు ఊరేగింపులోనే పీర్ల దేవుళ్లకు చక్కెర చదివింపులు నిర్వహించారు. పీర్లదేవుళ్లను దర్శించుకుని పీర్లపూజారుల ఆశీస్సులు తీసుకున్నారు. పీర్లదేవుళ్లను దర్శించుకుని, మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం అనంతపురం రహదారిలో జలధి నిర్వహించి, అల్‌బిదాయే అంటూ తిరిగి పీర్ల చావుడులకు పీర్లదేవుళ్లను చేర్చి పీర్లపండుగను ముగించారు.

జర్నలిస్టుల సమస్యలపై సమిష్టి పోరాటానికి సహకరించాలి

-జర్నలిస్టుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు లింగప్రసాద్ ఎపియుడబ్ల్యుజె సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం, ఆగస్టు 9 ప్రభాతవార్త

జర్నలిస్టులు ఎదురొ్కంటున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు సమిష్టిగా పోరాడేందుకు జర్నలిస్టుందరు సహకరించాలని ఎపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు కండే లింగప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం బెళుగుప్ప మండలంలో జర్నలిస్టుల సమావేశాన్ని నిర్వహించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టు సంఘంలో సభ్యత్వం తీసుకుని ఐకమత్యాన్ని చాటి చెప్పాలన్నారు. రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాడుదామని పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వివిధ పత్రికల్లో జర్నలిస్టులుగా పనిచేస్తున్న రఘు, దురగన్న, మారెన్న,బంగారు మల్లికార్జున,అనిల్‌కుమార్, నాగిరెడ్డి, హనుమంత రాయుడు, జయశంకర్‌లు పాల్గొని సభ్యత్వ నమోదును స్వీకరించారు.

ఓటరు జాబితా నుండి డూప్లికేట్లను తొలగించాలి

-ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు ఓటరు జాబితా వెరిఫికేషన్ నిర్వహిస్తున్న ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం, ఆగస్టు 9 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఓటరు జాబితా వెరిఫికేషన్ చేసి, డబుల్ ఎంట్రీలను తొలగించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు ఆదేశించారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఓటరు జాబితా పరిశీలనపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరనాయుడు మాట్లాడుతూ నియోజకవర్గవ్యాప్తంగా 26వేల దాకా ఒకే పేరున ఉన్న ఓటర్లు జాబితాలో ఉన్నారని, కళ్యాణదుర్గం కర్నాటక సరిహద్దున ఉండటంతో ఒకే ఓటరు రెండు చోట్ల ఉండే అవకాశం ఉందని, అలాంటి ఓటరులను గుర ్తించి, భవిష్యత్తులో ఓటరు-అధార్‌కార్డు అఈనుసందానంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో టిడిపి ముందు వరుసలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు పాల్గొని ఓటరు జాబితాలను పరిశీలించారు.

ఎరడికెరలో జలదికి ముస్తాబైన పీర్లు

జలదికి ముస్తాబైన పీర్లు

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 09 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా ఎరడికెర,వేపులపర్తి,భైరసముద్రం,బుడిమేపల్లి,మూడు రోజులుగా పీర్ల పండుగ సందర్భంగా గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.అమావాస్య అనంతరం నెలవంకను చూసిన ముస్లీంలు అగ్నిగుండం తవ్వి మూడురోజులు భక్తిశ్రద్ధలతో పీర్ల స్వామికి పూజలు నిర్వహించిన అనంతరం సోమవారం స్వామివారికి పానకాలు నైవేద్యం సమర్పించిన భక్తులు మంగళవారం పీర్లస్వామిని అగ్నిగుండ ప్రవేశం అనంతరం పీర్ల స్వామిని జలది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎలాంటి గొడవలు జరుగకుండా యస్ఐ పరశురాముడు బందోబస్తు నార్వహించి ప్రశాంతంగా పీర్ల జలది కార్యక్రమం జరిగినట్టు తెలిపారు.

అనారోగ్యంతో వైయస్ఆర్‌సీపి కార్యకర్త మృతి

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 09 ప్రభాతవార్త,

మండలంలోని పిల్లలపల్లి గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి కార్యకర్త తిమ్మారెడ్డి(42) అనారోగ్యంతో మృతి చెందారు.వైసీపి నాయకుడు హనుమంత రెడ్డి తమ్ముడు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతూ మృతి చెందారు. విషయం తెలుసు కొన్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి, రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేఖర్, ప్రతాప్‌రెడ్డి, నజీర్, తిమ్మా ండ్లి తదిత రులు తిమామరెడ్డి మృతికి సంతాపం తెలిపి పూలమాలవేసి మౌనం పాటించారు.

మృతి చెందిన తిమ్మారెడ్డికి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి

సీయం సహాయ నిధి చెక్కులు పంపిణీ

చెక్కుపంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం, ఆగస్టు 9 ప్రభాతవార్త

జిల్లా వైసీపీ అధ్యక్షులు, జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మంగళవారం రాయదుర్గం పట్టణంలోని తన నివాసంలో సీయం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. రాయదుర్గం నియకవర్గం పరిధిలోని డి. హీరేహాళ్ మండలం గుడిసెలపల్లి గ్రామానికి చెందిన కురుబ రత్నమ్మ కు రూ. 20 వేలు సోమలాపురంకు చెందిన కురుబ లక్ష్మీకు రూ. 18 వేలు, కనేకల్లు మండలం నల్లంపల్లికి చెందిన కప్పిడి నాగవేణి కు రూ. 10 వేలు, బ్రహ్మసముద్రంకు చెందిన బోయ నాగరాజుకు రూ. 62 వేలు బొమ్మనల్ మండలం కల్లుహోలకు చెందిన డి. నాగరాజుకు రూ. 28 వేలు మొత్తం రూ. 2,03000 ల మొత్తం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో వైసీపీ నాయకులు బోర్వెల్ నాగిరెడ్డి, క్లాస్-1 కాంట్రాక్టర్ ఆర్‌టి కాంతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొహరం వేడుకలు

బొమ్మనహాళ్, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉద్దేహాళ్, శ్రీధరఘట్ట, గోనేహాళ్, దర్గా హొన్నూరు తదితర గ్రామాల్లో మొహ రం వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ఆయా ఆలయాల పెద్దలు తెలిపారు. గత 9 రోజుల నుంచి ఆలయం వద్ద పక్కీర్లు, పానకాలు, ఆరాధనలు చదివింపులు అనంతరం 10వ రోజు స్వామివారిని నిమజ్జనం కార్యక్రమం నిర్వహించి నట్లు వారు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ శివ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తూ డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. భక్తులు వారివారి కోరికల మేరకు తడిచిన గుడ్డలతో స్వామివారి సన్నిధిలో సాష్టాంగ నమస్కారాలు చేశారు. స్వామివారు భక్తులపై దాటి వెళ్లితే కోరిన కోరికలు నెరవేరుతాయని, భక్తుల విశ్వాసం.

జల సమాధికి తరలి వెళ్తున్న పీర్లు

శ్రావణమాస ప్రత్యేక పూజలు

బొమ్మనహాళ్, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజినేయస్వామి ఆలయంలో శ్రావణమాసం రెండవ మంగళవారంస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు అనిల్ స్వామి తెలిపారు. స్వామివారికి రాగి కవచం, సువర్ణ కిరీటం అలంకరించి వేద మంత్రాలతో అమృతాభిషేకం, తమలపాకుల పూజ నిర్వహించామన్నారు. స్వామి దర్శనార్థం వచ్చిన భక్తులకు ప్రత్యేక దర్శనాలు, సర్వదర్శనాలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ శ్రీనివాసులు తెలిపారు. వచ్చిన భక్తాదులకు జెఆర్ మెటల్స్ లిమిటెడ్ చెన్నై యాజమాన్యం ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచు పరమేశ్వర తెలిపారు.

ఆలయంలో కొలువైన స్వామి

నేడు జిహ్వేశ్వరస్వామి జయంతోత్సవాలు

రాయదుర్గం ఆగస్టు 9 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలోని బళ్ళారి రోడ్డు ప్రాంతంలోనున్న శ్రీ హాటకేశ్వరస్వామి దేవాలయం నందు నేడు బుధవారం భగవాన్ శ్రీ జిహ్వేశ్వరస్వామి జయంతి మహోత్సవం స్వకుళసాళి సామాజం (చేనేత(ఆధ్వర్యంలో నిర్వహిసు ్తన్నట్లు మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా స్వామి వారుకు తెల్లవారుజామున 5.45 కు రుద్రాభిషేం 8 గంటలకు జిహ్వేశ్వరస్వామి భావ చిత్రపటం ఊరేగింపు, 9 గంటలకు అల్పాహారం, 11 గంటలకు శ్రీ స్వామి వారి నామకరణోత్సవం, స్వామి వారి చరిత్ర పఠనము, 12 గంటలకు ,చేనేత సమాజ ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు పురస్కారం, 1.30 లకు అన్నసంతర్పణ, 12వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు యజ్ఞపవీతధారణ కార్య క్రమం నిర్వహస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సమాజ బాంధవులు తప్పకుండా హాజరు కావాలని పిలుపు నిచ్చారు.

భక్తిశ్రద్ధలతో జరిగిన మొహరం వేడుకలు

పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

రాయదుర్గం ఆగస్టు 9 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగానే రాయదుర్గం పట్టనంలోని పీర్ల స్వాముల ముగింపు ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అతి పవిత్రమైన మొహ్రం పండుగ సందర్భంగా ప్రజలు భక్తి శ్రద్ధలతో పీర్ల స్వాములను దర్శించి చెక్కెర సదివింపులు చేపట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం పీర్ల స్వాములనుప్రధాన వీధుల గుండా తిరుగుతూ భక్తులకు జలధికి వెళ్లే సందర్భంగా దర్శనిమిచారు. పండుగ చివరి రోజైన కావడంతో కోట ప్రాంతంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన కనణేకల్లు పట్టణంలో కాలభైర పీర్ల స్వామి పండుగ జరునుంది. ఈ వేడుకల్లు రాయదుర్గం, గుమ్మగట్ట, డి. హీరేహాళ్, కణేకల్లు, బొమ్మనల్ మండలాల పరిదిలోని ఆయా గ్రామాలలో మొహరం వేడుకలు సందర్భంగా సిఐలు శ్రీనివాసులు, యుగంధర్ లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు. ఈకార్య క్రమంలో పీర్ల చావడి కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కిడ్నాప్ కేసులో ఐదు మంది అరెస్ట్

రాయదుర్గం ఆగస్టు 9 (ప్రభాతవార్త)

పట్టణానికి చెంఇన కూన సిద్ధేశ్వరను కిడ్నాప్ చేసిన ఐదు మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు రాయదుర్గం పట్టణ సిఐ శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం మండలం కుంటి మారెమ్మ గుడి దగ్గర 7ఏదీ ఉదయం సుమారు 11. 15 గంటల సమయంలో రాయదుర్గం పట్టణముకు చెందిన కూన సిద్ధేశ్వర తన పొలంలో పని చేరసే కూలీలకు భోజనం క్యారియర్‌ను ఇవ్వడానికి స్కూటర్‌లో వెళ్తుండగా ఒక తెల్లని కారు నుంచి నలుగురు వ యక్తులు దిగి స్కూటర్‌ను ఆపి కూన సిద్ధేశ్వరను బలవంతంగా కారులోకి ఎక్కించుకుని కిడ్నాప్ చేశారు. ఈ విషయంపై రాయదుర్గం పోలీసు స్టేషన్ నందు కిడ్నాప్‌కు గురి అయిన వ్యక్తికి సంబంధించి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. రాయదుర్గం పట్టణ ఎస్ఐ శ్రీనివాసులు కేసు చేదించేందుకు ప్రత్యేక టీమును ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా కిడ్నాప్‌కు గురి అయిన కూన సిద్ధేర ఆచూకీ ప్రత్యేక బృందం కొనగొన్నట్లు సిఐ తెలిపారు. కిడ్నాప్ చేసిన ఐదు మంది వ్యక్తులను పల్లెపల్లి గేటు వద్ద అరెస్టు చేసి ముద్దాయిలను రిమాండ్‌కు పంపించినటు తెలిపారు. కిడ్నాప్‌కు ఉపయోగించిన కారు సీస్ చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టారు

-సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జగదీష్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

గుంతకల్లు టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

అధికార, ప్రతిపక్షపార్టీలు రాష్ట్ర ప్రయోజనాలను మోడి దగ్గర తాకట్టుపెట్టి దోస్తీ కోసం వెంపర్లాడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జగదీష్ విమర్శించారు. ఢిల్లీలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు మోడితో సమావేశం అవ్వడాన్ని పోటీపడి మరీ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా మొదలుకుని రాష్ట్రానికి రావాల్సిన అనేక నిధులు కేంద్రం ఇవ్వలేదన్నారు. నమ్మిన వారిని మోసం చేయడం బిజెపి నైజమని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో జగన్‌మోహన్‌రెడ్డిని పదవీచ్చిలుతున్ని చేసి విజయసాయి రెడ్డిని ముఖ్యమంత్రిని చేసినా ఆశ్చర్యపోవాల్సిన అవసరంలేదన్నారు. మహారాష్ట్రలో శివసేన పార్టీని పురస్కరించుకుని 9 రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చడమే ఇందుకు నిదర్శనమన్నారు. మోడితో భోజనాలు చేశామని సంబరపడకుండా బిజెపికి ఎంత దూరం వుంటే అంతమంచిదని హితవు పలికారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం వామపక్షాలతో కలిసి రావాలని ఆయన కోరారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య వేడుకల్లో స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అరి ్పంచిన త్యాగమూర్తుల ఫోటోలను ప్రదర్శించి వారి కుటుంబసభ్యులను వేడుకులకు ఆహ్వానించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ససమావేశంలో నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సహాయ కార్యదర్శి మహేష్, పట్టణ కార్యదర్శి గోపినాథ్, సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలి

గుంతకల్లు టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

ఆదివాసీలు అన్ని రంగాల్లో రాణించాలని శ్రీసాయి మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ జి.ప్రభాకర్ అన్నారు. మంగళవారం స్థానిక ఎరుకుల హక్కుల పోరాట సమితి కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు దాటినా ఆదివాసీలు వెనుకబడివున్నారన్నారు. ప్రభుత్వం చేయూతనందించి ఆదివాసీలను ఆదుకోవాలని ఆయన కోరారు. అంతకుముందు ఏకలవ్యుడు, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశులు, నాయకులు వై.నాగరాజు, వై.లక్ష్మినారాయణ, ఎం.ప్రసాద్, గాదిలింగప్ప, పాల్గొన్నారు.

జలదికి తరలిన పీర్లు

పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త

మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహరం వేడుకలు మంగళవారం ఘనంగా ముగిశాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లను పట్టణ వీధుల్లో ఊరేగించారు. అ ందులో జెండాగేరిలోని పగ్గాల మకాన్‌కు చెందిన పీర్లు, భారీ ఇమాం మకానంకు చెందిన పీర్లు, కోటలోని బొడ్డు పీరు, చాంద్ పీర్లతో పాటు కొజ్జేపల్లి, లచ్చానుపల్లి గ్రామాలకు చెందిన పీర్లను కోట ప్రాంతం నుండి ఎన్‌టిఆర్ సర్కిల్ మీదుగా పీర్లబావి వద్దకు జలదికి సాగనంపారు. తదుపరి ఆల్‌బిదా అంటూ భక్తులు తిరుగుముఖం పట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ వెంకటరామిరెడ్డి బందోబస్తు నిర్వహించారు.

నిజాయితి చాటుకున్న ఆర్టీసి కండక్టర్

ప్రయాణీకురాలికి బంగారు అందచేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త

బస్సులో ప్రయాణిస్తూ మరిచిపోయి చేతి సంచిని కోల్పోయి దాదాపు 2 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు పోగొట్టుకున్న ప్రయాణీకురాలికి వాటిని అందచేసి ఆర్టీసి కండక్టర్ తన నిజాయితీని చాటుకున్నాడు. వివరాలు ఇలా వున్నాయి. గుత్తి ఆర్టీసి డిపోకు చెందిన బస్సు అనంతపురం నుండి పెద్దవడుగూరు యాడికి మీదుగా గుత్తికి వస్తో ్తంది. ఈ నేపథ్యంలో చెర్లోపల్లి గ్రామానికి చెందిన రమణమ్మ అనే మహిళ గుత్తికి వచ్చేందుకు సదరు బస్సులో ఎక్కింది. అయితే ఆ బస్సు నేరుగా గుత్తికి కాకుండా యాడికి మీదుగా వస్తోందని తెలిసి ఆమె బస్సు దిగిపోయింది. దురదృష్టవశాత్తు ఆమె చేతిసంచిని మరిచిపోయింది. డ్యూటీ ముగిసిన పిమ్మట బస్సు కండక్టర్ శ్రీనివాసులు చెకింగ్ పాయింట్ వద్ద తనిఖీలు చేయగా ప్రయాణీకురాలు పొగొట్టుకున్న చేతి సంచి లభ్యమైంది. అంతలో ఆమె డిపోకు చేరుకుని తన చేతి సంచిని కోల్పోయినట్లు సెక్యూరిటీ సిబ్బందికి తెలిపింది. వివరాలు తెలుసుకున్న పిమ్మట సంచిలో వున్న 2 తులాల నెక్లెస్, రెండు కమ్మలు, మాటీలు, తదితర బంగారు ఆభరణాలను ఆర్‌హెచ్‌సి రమణ, డిసిఇ రెడ్డి, డ్యూటీ కంట్రోలర్ స్వామిల సమక్షంలో ఆమెకు బ్యాగు అందచేశారు. కండక్టర్ నిజాయితీ పట్ల యూనియన్ నాయకులు రాముడు, బెల్లం శ్రీనివాసులు తదితర కార్మికులు అభినందించారు.

సత్యసాయి పైపులైన్ పునరుద్ధరణ

నీటి పైపులైన్లను పునరుద్ధరిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీకి ప్రధాన నీటి వనరు అయిన సత్యసాయి పైపులైన్‌ను మంగళవారం సిబ్బంది శ్రమించి పునరుద్ధరించారు. ఇటీవల పైపులు ధ్వంసం కావడంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్ప డింది. ఈ నేపథ్యం లో చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా చొరవ తీసుకుని పైపులైన్ పునరుద్ధరించారు. దీంతో పట్టణంలో 60 శాతంపైగా గృహాలకు నీటి సరఫరా జరగనుంది. ఇటీవల కాలంలో తరుచూ సదరు పైపులైన్ ధ్వంసం కావడంతో ప్రజలు ఆందోళన వ్యక్ ్తం చేశారు.

భక్తిశ్రద్ధలతో ముగిసిన మోహర్రం వేడుకలు

-తెల్లవారుజామున అగ్నిగుండాల ప్రవేశం చేసిన పీర్లు

-సామూహిక ఆలింగనాల అనంతరం జలధికు తరలింపు

-నేటి నుండి మోదలవనున్న చిన్నపీర్ల పండుగ

భక్తజన సందోహం మధ్య గురికాల పీర్లను జలధికి తరలిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే మోహర్రం పండుగ వేడుకలు ఉరవకొండ మండలంలో అత్యంత వైభవంగా మంగళవారం ముగిశాయి. సోమవారం రాత్రి పెద్ద సరిగెత్తు సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పీర్ల చావిళ్ల భక్తులతో కిటకిటలాడాయి. పీర్లకు గొడుగులు, వస్త్రాలు, ఇతరత్రా బంగారు, వెండి ఆభర ణాలు అందించడంతోపాటు చక్కెర, బెల్లం తులాభారాలతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. రాత్రే పీర్ల చావిళ్ల ముందు అగ్నిగుండాలు వెలగించగా ఆదివారం తెల్లవారుజామున పీర్లు అగ్నిగుండాల ప్రవేశం చేశాయి. పట్టణంలో కొలువుదీర్చిన పీర్లను సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక ప్రార్థనల అనంతరం ప్రత్యేకంగా అలం కరించి ఊరేగింపులు లేకుండా స్థానిక జైనబ్బీ దర్గావద్ద కలయిక, పరస్పర ఆలిం గనాల అనంతరం జలధికి కార్యక్రమం నిర్వహించారు. బావులు, చేతి పంపుల వద్ద పీర్లను శుభ్రంచేసి ఆభరణాలు, వస్త్రాలను ప్రత్యేక పెట్టెల్లో భద్రపరిచి ప్రార్థ నల అనంతరం చావిళ్లకు చేర్చారు. దీంతో 10 రోజులపాటు కొనసాగిన పెద్ద మోహర్రం వేడుకలు ముగియగా బుధవారం రోజు నుండి చిన్న పీర్ల పండుగ ప్రారంభం కాకుంది. కాగా పీర్ల పండగ సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సీఐ బి.శేఖర్, వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి నేతృత్వంలో సిబ్బంది ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. పట్టణంతోపాటు సమస్యాత్మక గ్రామాల్లో సైతం పండుగ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా కొనసాగడం విశేషం.

ఆమిద్యాల గ్రామంలో జలధికి తరలుతున్న శంఖు చక్రాల పీర్లు

అప్పులబాధ తాళలేక యువ రైతు ఆత్మహత్య

-వ్యవసాయం కోసం చేసిన అప్పులు రూ.15 లక్షలు పేరుకుపోయిన ఫలితం

-రుణ విముక్తి పొందే మార్గంలేక ఇంట్లోనే పురుగుల మందు తాగిన వైనం

ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన హరిజన బుగ్గప్పగారి సుమన్

వ్యవసాయం కోసం చేసిన అప్పుల భారం అధికమై యువరైతు హరిజన బుగ్గప్పగారి సుమన్ (35) పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఉరవకొండ పోలీస్ సర్కిల్‌లో పరిధిలోని విడపనకల్లు మండలం పొలికి గ్రామంలో చోటు చేసుకొంది. పోలీసులు, రైతు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...పొలికి గ్రామానికి చెందిన సుమన్‌కు గ్రామంలో రెండున్నర ఎకరాల సొంత భూమి ఉండగా దానికి తోడు మరో 6 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని గత కొన్ని సంవత్సరాలుగా అందులో మిరప సాగు చేస్తున్నాడు. పంట పెట్టుబడికి తెచ్చిన అప్పులు పెరిగిపోగా అందుకు తగ్గట్టు పంట దిగుబడులు లేకపోవడంతో 15 లక్షల రూపాయలకు పైచీలకు అప్పులు పేరుకుపోయినట్లు సమాచారం. ఈక్రమంలో అప్పులు ఎలా తీర్చాలని నిత్యం మదన పడేవాడని దీంతో జీవితంపై విరక్తి చెందిన సుమన్ సోమవారం రాత్రి ఇంట్లోనే పురుగుల మందుతాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడగా అపస్మారక స్థితిలోవున్న అతన్ని గుంతకల్లు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందడటంతో మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతునికి భార్య సునీత, ముగ్గురు కుమారులు ఉన్నారు. వ్యవసాయం తప్ప మరో జీవనాధారంలేని కుటుంబం కావడం కుటుంబ పెద్ద మృతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిని చేరుకొంది. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో శవ పరీక్షల అనంతరం విడపనకల్లు పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నేడు శ్రీ సంజప్పతాత బ్రహ్మ రథోత్సవం

-రేపు ఎద్దులతో రాతిదూలం లాగుడు పోటీలు

శ్రీ సంజప్పతాత స్వామి ఆలయం, స్వామివారి మూలవిరాట్

ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోపిడి గ్రామంలో వెలసిన శ్రీ సంజప్పతాత రథోత్సవం స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం శ్రావణ శుద్ధ త్రయోదశి బుధవారం (నేడు) జరుగనుంది. ఉదయం సుప్రభాతం మోదలు గణపతి, నవగ్రహ పూజలు, కలశస్థాపన అనంతరం శ్రీ సంజప్పతాత విగ్రహానికి పంచామృతాభిషేకం, ఉచిత సామూహిక వివాహాలు, మడుగుతేరు జరుగ నుండగా మధ్యాన్నం నుండి అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆలయానికి రంగులు వేయించి సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. 11న తేదిన గురువారం ఉదయం 9 గంటల నుండి రాతిదూలాన్ని ఎద్దులు లాగుడు పోటీలు జరుగనున్నాయి. పోటీల్లో గెలుపొందిన

03ATP09.qxd:03ATP09.qxd 10/08/22 11:52 PM Page 1

ఎంపి మాధవ్‌ను సజ్జల వెనకేసుకురావడం సముచితం కాదు

- తలమానికంగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు తలవంపులు తీసుకురావడం తగదు - సజ్జల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం - మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన కందికుంట వెంకటప్రసాద్

కదిరి, ఆగష్టు 9, ప్రభాతవార్త : అధికార పార్టీకి చెందిన హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ఇటీవల ఒ మహిళతో నూడ్‌వీడియో కాల్ మాట్లా డుతూ అడ్డంగా దొరికిపోయిన వ్యవహారంపై మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే, కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్ చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ధ్వజమెత్తారు. స్థానిక కందికుంట నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా కంది కుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ దేశ, రాష్ట్ర వ్యాప్తంగా సభ్యసమాజం తలదించుకునేలా గోరంట్ల మాధవ్ చేసిన నిర్వాకం ఏమాత్రం క్షమార్హం కాదన్నారు. వెనుకబడిన వర్గా లకు చెందిన గోరంట్ల మాధవ్‌కు ప్రజాప్రతిని ధిగా అవకాశం కల్పిస్తే ఇలా అవమానకరంగా వ్యవహరించి యావత్ వర్గాలను తలదించుకునేలా చేశార న్నారు. ఇంత వరకూ ఈ ఘటనకు పాల్పడిన అతనిపై అధికార పార్టీ నేతలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. మీడియా సమావేశంలో సజ్జల చేసిన వ్యాఖ్యలలో ఆంతర్యమేమిటని కంది కుంట సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా మణులు ఆగ్రహ జ్వాలలతో ఆందోళనలతో అట్టుడి గి పోతుంటే అధికార పార్టీకి చెందిన అధి నేత, ముఖ్యనాయకులు ఎందుకు మౌ నంగా ఉన్నారో వివరణ ఇవ్వాల న్నా రు. మరీ ముఖ్యంగా సజ్జల చేసిన వ్యా ఖ్యలకు మహిళలు దుమ్మెత్తి పోస్తు న్నా రన్న సంగతి గుర్తెరిగి మసలుకో వాల న్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకుని పార్టీ నుండి సస్పెండ్ చయాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న కందికుంట

రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడు రవిప్రసాద్‌ను సన్మానించిన వైకాపా నాయకులు

ఓబుళదేవరచెరువు, ఆగష్టు 9, ప్రభాతవార్త : పుట్టపర్తి రెవెన్యూ డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కరణం రవిప్రసాద్‌ను మంగళ వారం మండల వైఎస్సా ర్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మిత్ర బృందం ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యా లంలో రవిని జడ్పిటిసి కుర్లి దామోదర్‌రెడ్డి, అగ్రి అడ్వజరీ చైర్మె న్ లక్ష్మిరెడ్డి, సింగిల్‌విండో చైర్మెన్ రామసుబ్బారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌చౌదరిలో పాటు సీనియర్ అసిస్టెంట్ గజ్జల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు తుమ్మల షామీర్‌బాష, జిల్లా డీలర్ల సంఘం వెంకటరంగారెడ్డి, మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎద్దుల ఆశ్వర్థరెడ్డి ల ఆధ ర్యంలో పూలమాలలు వేసి దుశ్శాలువలతో సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కరణం రవి మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో రెవెన్యూ ఉద్యోగుల సమస్యల పట్ల రాజీలేని పోరాటం చేస్తానన్నారు. రెవెన్యూ శాఖ పరమైన సమస్యలు ఉద్యోగులకు వస్తే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. రెవెన్యూ అధికారులు, ఉద్యోగు లకు వారధిగా ఉండి ఆ సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మల్లికార్జునరెడ్డి, ఆనంద్‌రెడ్డి, మధుసూదన్, మండోజి ఆరిఫ్‌ఖాన్, చంద్రమో హన్‌రెడ్డి, డీలర్లు ఇంద్రప్ప, రామాంజి, మిత్రులు జయం రాజేష్ పద్మనా భరెడ్డి, గజ్జల శ్రీనివాసరెడ్డి హమాలీ కిష్ట, నాగరాజులు పాల్గొన్నారు.



రవిప్రసాద్‌ను సన్మానిస్తున్న మిత్ర బృందం

మాజీ ఎమ్మెల్యే కడపలను సన్మానించిన ఆర్డీఓ

కదిరి టౌన్, ఆగష్టు 9, ప్రభాతవార్త : హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు చెందిన మాజీ ఎమ్మెల్యే కడపల మోహ న్‌రెడ్డిని ఆర్డీఓ రాఘవేంద్ర, తహశీల్దార్ ముకుందాలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కడపలకు పూలమాలలు వేసి దుశ్శాలు వలతో సత్కరించి జాతీయ జెండాను కానుకగా ఇచ్చా రు. ఈ సందర్భంగా కడపల మోహ న్‌రెడ్డి మాట్లాడుతూ భారతదే శానికి స్వాతం త్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తిఅయిన సందర ర్భంగా హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో సమరయోధుల కుటుంబాలకు చెందిన వారిని గుర్తించి వారికి సన్మానం చేయడం పట్ల వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. దేశానికే వన్నె తెచ్చిన ఈ కార్యక్రమం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతుందన్నారు. ఈ కార్యక్ర మంలో డిటి సునిత, విఆర్‌ఓలు నరసింహారెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, గురుప్ర సాద్, శివయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, దాదాఫీర్‌తో పాటు విఆర్‌ఏలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆర్డీఓ

మొహరం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

గాండ్లపెంట, ఆగష్టు 9, ప్రభాతవార్త: మండలంలోని తూపల్లి, కటకంవారిపల్లి గ్రామాలలో జరుగుతున్న మొహరం వేడుకలలో కదిరి శాసన సభ్యులు డాక్టర్ పివి సిద్దారెడ్డి, వైసిపి యువనా య కులు వాల్మికి విద్యాసంస్థల అధినే త పవన్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మొహరం పండుగ అన్ని మతాలకు అతీతంగా మరియు ఐకమత్యంగా జరుపుకోవాలని, నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయు ఆరోగ్యాలతో జీవించాలని స్వామి వారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పి టిసి భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ సిద్దారెడ్డి, ఎంపిటిసి మహమ్మద్ ఇక్బాల్, బిసిసెల్ నరసింహాగౌడ్, గజ్జల రవీంద్రారెడ్డి, రాజారెడ్డి, సికిందర్, హుస్సెనీపీరా, ఓబులరెడ్డి, ఖాదర్‌వలి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొహరం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే , పవన్‌కుమార్‌రెడ్డి

ఘనంగా మొహరం వేడుకలు

గాండ్లపెంట, ఆగష్టు 9, ప్రభాతవార్త: మండల కేంద్రానికి సమీపాన కల్బరా (జల్జి) గడ్డపై మంగళ వారం మొహరం వేడుకలు ఘన ంగా జరిగాయి. ఈ సందర్భంగా కర్బలా(జల్జి) గడ్డపై సా యంత్రం 4 గంటలకు మండలంలోని గాండ్లపెంట, జీనులకుంట, తూ పల్లి, కటకంవారిపల్లి, కటారు పల్లి, గొల్లపల్లి గ్రామాల నుండి పీర్లు కల్బలా(జల్జి) గడ్డపైకి వచ్చి అన్ని పీర్లు సలాములు అందుకోవడంతో మొహరం వేడుకలు ముగిసాయి. ఈ వేడు కలను తిలకించడానికి మండలం లోని చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ వేడుకలకు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కర్బల(జల్జీ) గడ్డపై ఉన్న పీర్లు

కల్పలతారెడ్డిని కలిసిన వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు

కల్పలతారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు

నంబులపూలకుంట, ఆగష్టు 9, ప్రభాతవార్త: వైఎస్ఆర్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా కల్పలతారెడ్డి ఎంపికైన తరువాత తొలిసారిగా విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సత్యసాయి జిల్లా వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు వైఎస్ఆర్‌టిఎఫ్ సంఘ బలోపేతం కావ డానికి తీసుకోవలిసన చర్యల గురించి చర్చించారు. 117 జిఒ, బదిలీలు, ప్ర మోషన్‌లు మొదలగు వాటిపై చర్చించి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సత్యసాయి జిల్లా నాయకులు రమణారెడ్డి, కాడిశెట్టి శ్రీనివాసులు, గంగాధర్‌రెడ్డి, జంషీర్, పుల్లయ్య, ఇంద్రప్రసాద్, జమీర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా మొహరం వేడుకలు

జల్జికి ఊరేగింపుగా వెళ్తున్న పీర్లు

తలుపుల, ఆగష్టు 09,ప్రభాతవార్త: మంగళవారం మండలకేంద్రంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాలలో మొహరం వేడుకలను కులమతాలకు అతీతంగా భక్తి,శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మూడు గంటల సమయం నుంచి పీర్లను చావిడి నుంచి మేళాలు,డప్పు వాయిద్యాలతో పురవీదుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ముస్లిం లు పవిత్రంగా బావించే పండుగల్లో మొహరంకు కూడా ఒక ప్రత్యేకత ఉంది.ఊరేగింపు అనంతరం జల్జి కార్యక్రమంతో పండుగ ముగిసింది.

ఘనంగా పీర్ల ఊరేగింపు

ఊరేగింపుగా వెళుతున్న పీర్లు

యాడికి, ఆగస్టు 9 ప్రభాతవార్త యాడికి పట్టణంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం పీర్ల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా సాగింది. కెనరా బ్యాంకు వద్ద నుండి బడేఆలం పీర్లు ప్రారంభం కాగా పాత పోలీసుస్టేషన్, మెయిన్‌బజార్‌ల మీదుగా చిన్నవేపమానువీధి వరకు సాగిన ఊరేగింపులో మేళతాళాలు, డప్పులు, షెరీడ్రమ్స్ మధ్య యువత చిందులతో ఉత్సాహం నడుమ సాగింది. అలాగే భక్తులు చక్కెర, కొబ్బరను చదివింపులు చదివించారు. అనంతరం పీర్లు జలదికి చేరుకున్నాయి. ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ వెంకటేశ్వరులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఘనంగా సూపర్‌స్టార్ మహేష్ జన్మదిన వేడుకలు

యాడికి, ఆగస్టు 9 ప్రభాతవార్త సూపర్‌స్టార్ మహేష్ బాబు పుట్టినరోజు వేడుకలను మంగళవారం యాడికిలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. వెలిగండ్ల సాయికిరణ్, మురళి ఆధ్వర్యంలో అభిమానులు కలిసి యాడికిలో పలు చోట్ల నిరుపేదలకు, అలాగే రాయల చెరువులోని లీలావతి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్య క్ర మాన్ని నిర్వహించారు. రియల్‌గా కాకుండా నిజ జీవితంలో కూడా వేలాది మంది చిన్నపిల్లలకు గుండె శస్త్రచికిత్స చేయించిన ఘనత మహేష్‌కు దక్కుత ందని ఈ సందర్భంగా అభిమానులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాయి కిర ణ్, మురళి, అజయ్, నారాయణస్వామి, అంబరీష్, తదితరులు పాల్గొన్నారు.

భోజనం ప్యాకెట్లు అందచేస్తున్న దృశ్యం

పాలభావి వద్ద గంగాపూజలో ప్రభుత్వ విప్ కాపు

రాయదుర్గం ఆగస్టు 9 ప్రభావార్త భగవాన్ శ్రీ జిహ్వేశ్వరస్వామి మహారాజ్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాయదుర్గం పట్టణంలో ంగళవారం చేనేత సమాజ సంఘం ఆధ్వర్యంలో ర్వహించిన పాలబావి వద్ద నిర్వహించిన గంగ పూజ కార్యక్రమంలో లో రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని హటకేశ్వరస్వామి దేవాలయంలో జయంతి మహోత్సవం జరుగనుంది.ఈ సందర్భంగా చేనేత సమాజ సంఘం నిర్వహించే పూజా కార్యక్రమంలో భాగంగా పాలభావి జరిగిన గంగ పూజలో ఆయన పాల్గొన్నారు.

హాటకేశ్వరస్వామిని దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్ కాపు

పెన్షనర్ల సంక్షేమానికి రూ.10,216ల అర్థిక సహాయం

కళ్యాణదుర్గం, ఆగస్టు 9 ప్రభాతవార్త పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘానికి రిటైర్డ్ అటెండర్ క్రిష్ణమూర్తి తనవంతుగా విశ్రాంత ఉద్యోగుల సంఘం సంక్షేమానికి, భవన నిర్మాణాల అభివృద్ధికి తన వంతుగా రూ.10,216ల అర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా స్థానిక పెన్షనర్ల భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి తిప్పేస్వామిల సమక్షంలో ఈ సహాయాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో అంజినప్ప, నాగరాజు, సిసిరెడ్డి, మరెన్న, ఫకృద్దీన్, నరసింహులు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నా రు.

పెన్షనర్ల సంఘానికి రూ.10, 216ల వితరణగా నగదు అందజేస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి : స్థానిక పెన్షనర్ల భవన్‌లో ఈనెల 12వ తేదిన శ్రీ చక్ర హాస్పిటల్ అధ్వ ర్యంలో ఉచిత కంటి శస్త్రచికిత్స వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని, కంటి శుక్లాలు ఉన్న విశ్రాంత ఉద్యోగులు, అరోగ్యశ్రీ ఉన్న వృద్ధులు ఉచిత అపరేష న్లకు ఉచిత చికిత్సలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఇహెచ్ఎస్ సౌకర్యం ఉన్న వారు మోకాలి అపరేషన్లను కూడా చేసుకునేందుకు వీలుగా చికిత్సలు నిర్వహిస్తున్నారని, ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెన్షనర్ల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు శివప్రసాద్, తిప్పేస్వామిలు విజ్ఞప్తి చేసారు.

పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు - మాజీ మంత్రి పల్లె

అమడగూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ఎంతగానో దోహదపడుతుందని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రం లోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గం ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ మూడు సంవత్సరాల వైసిపి పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. 2023 నాటిని 18 సంవత్సరాలు దాటిని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగి వుంటుందని ప్రస్తుత ప్రభుత్వ పాలన చూసి ప్రజలు విసిగిపోతున్నారన్నారు. ప్రస్తుతం నాయ కులు, కార్య కర్తలు ఏకతా టిపైకా రావాలని గ్రూపు రాజకీయాలకు చోటు ఇవ్వకూడదని పార్టీ సభ్యత్వం ప్రతి ఒక్కరికి ముఖ్యమని పార్టీ తరుపున బీమా కూడా వర్తిస్తుందని సభ్య త్వాలు వేగవంతం చేసి నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలపాలన్నారు. మండలంలోని 10 పంచాయతీల్లో ఆయా గ్రామాల వారిగా క్లస్టర్లుగా మార్చి నాయకులు వారి ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రజలు సంతోషంగా వుండాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. రాష్ట్రం పచ్చద నంతో వుండాలని ప్రజలందరూ ఎదురుచూస్తున్నారన్నారు. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరిని కలుపుకుని పోవాలని అప్పుడే నాయకుల లక్షణం కనబడుతుందని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గోపాల్‌రెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజినేయులు, మండల ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, జిల్లా అధికారప్రతినిధి కుమార్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కమలభాస్కర్, సురేష్, ఈశ్వర్‌రెడ్డి, బాలకృష్ణ, రామ చంద్ర, రాజారెడ్డి, కృష్ణారెడ్డి, రామానాయక్, బోడెప్ప, బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు, కమిటీ అధ్యక్షులు లక్ష్మినారాయణ, క్రిష్టప్ప, తుమ్మిలి రెడ్డి, ఐటిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, చంద్రమోహన్, తిరుపాల్, నారాయణస్వామి, చెన్నప్ప, రవి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు చంద్రశేఖర్, అంజి, రామకృష్ణ, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె,

హాజరైన నాయకులు, కార్యకర్తలు

యల్లనూరులో ఘనంగా మొహరం వేడుకలు

యల్లనూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త మండల కేంద్రంలో మొహరం వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పాతపేటలోని దస్తగిరిస్వామి, ఆచ్చుకట్టవీధిలోని అలీఅక్బరు పీరు, గైబూసావలి, కోటవీధిలోని పీర్లు కాశీంపీర్లను ఆయా చావిడిల వద్ద ఉదయాన్నే ప్రత్యేకంగా అలంకరించి ముస్తాబుచేసి అగ్నిగు ండం ప్రవేశం చేశారు. అనంతరం పురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు పీర్లకు చక్కెర చదివి ంపులు చదివించారు. తిరిగి చావిడిలో యదా స్థానంలో కూర్చోబెట్టారు. సాయంత్రం జలది కార్యక్రమం భక్తుల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. వచ్చిన భక్తులకు పానకం పంపిణీ చేశారు.

పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం

పానకం పంపిణీ చేస్తున్న దృశ్యం

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు

గర్భవతులకు పాలు, బ్రెడ్లు అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త పట్టణంలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని వడ్లపాలెం, పాతకోట, భగత్‌సింగ్‌నగర్, శ్రీనివాసపురం, కృష్ణాపురం నాల్గవ రోడ్డు, అంబేద్కర్‌నగర్‌లో దాదాపు 300 మంది గర్భవతులు, చిన్నపిల్లల తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి తెలియచేశారు. అనంతరం వారికి పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, మహిళా క్లబ్ అధ్యక్షులు రాజేశ్వరి, పాస్ట్ గవర్నర్ రమేష్‌నా థ్‌రెడ్డి, సంజీవ రెడ్డి, వాణి, సవిత, హైమావతి, రాధ, క్లబ్ సభ్యులు, ఆయా ఏరియాల ఐసిడిఎస్, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

అనారోగ్యంతో గోల్డ్ రాజా మృతి

తాడిపత్రిటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త పట్టణంలోని 35వవార్డు పీర్లమాన్యంకు చెందిన గోల్డ్ రాజా అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు, మున్సిపల్ మాజీవైస్‌చైర్మన్ వైఎం జాన్సన్‌తో పాటు వార్డు కౌన్సిలర్ రాఘవేం ద్రప్రసాద్ ఆయన నివాసం వద్దకు చేరుకుని గోల్డ్ రాజా మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్య లను పరామర్శించారు.

మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న జాన్సన్

ఎమ్మెల్యే కేతిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన యలహంక ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కేతిరెడ్డి సన్మానిస్తున్న యలహంక ఎమ్మెల్యే ఎస్ఆర్ విశ్వనాథ్

తాడిపత్రిటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని కర్నాటక రాష్ట్రం యలహంక ఎమ్మెల్యే ఎస్ఆర్ విశ్వనాథ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నివాసంలో ఆయనను యలహంక ఎమ్మెల్యే ఎస్ఆర్ విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువా, పూలమాల, పుష్పగుచ్చాలతో ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం వారు పలు విషయాలపై చర్చించారు.

రైతులకు సకాలంలో నీరందించాలి

(మొదటి పేజీ తరువాయి)

టమోటాపంటకు గిట్టుబాటు ధరలు లేక రోడ్డుపై పారవేస్తున్న సంఘటనలుచాలా బాధకలిగిస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం స్పందించాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. చాలామంది గతంలో వరి పండించే వారని, అయితే గిట్టు బాటు ధరలు లేని కారణంగా వరి సాగుకు దూరమవుతున్నారన్నారు. రైతులు ఏ పంటలు వేస్తే లాభదాయకంగా ఉందన్నది కూడా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని కోరారు.

వరినాట్లు వేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

కుళ్లాయిస్వామి నామస్మరణతో మార్మోగిన గూగూడు

గూగూడు కుళ్లాయాస్వామి దేవాలయం

- కొలువు తీరిన పీర్లు -

హాజరైన శింనమల ఎమ్మెల్యే జొన్నల గడ్డపద్మావతి

నార్పల, ఆగస్టు 9 ప్రభాతవార్త రెండు తెలుగురాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన గూగూడు కుళ్లాయిస్వామి మహోత్సవాలు మంగళవారం వైభవంగా ముగిశాయి. బ్రహ్మోత్సవాలలో సోమవారం చిన్న సరిగెత్తు, మంగళవారం పెద్ద సరిగెత్తుగా పిలువబడుతూ మంగళవారం బ్రహ్మోత్సవాలు సంబరాలు అంబరాన్ని తాయాకి. వేకువ జామున గ్రామోత్సవంలో భాగంగా వీనుల విందైన మంగళవాయి ద్యాలతో స్వామివారిని ప్రధాన వీధులగుండా ఊరేగించి ఆ తర్వాత స్వామివారిని భక్తి శ్రద్ధలతో పూజించి ఆలయంలో నిలుపుతారు. ఆ తర్వాత వివిధ గ్రామల ప్రజలు భక్తి ప్రద్ధలతో పూజలు చేసి పొట్టేలు గొర్రెలు, మేకలు కోళ్లు సమర్పించి వింధు చేసుకుంటారు. సాయంత్రం భక్తి శ్రద్ధలతో మళ్లీ పూజలు చేసి ఊరేగించి అగ్నిగుండ ప్రవేశం చేశారు. దీంతో పెద్ద సరిగెత్తు ఉత్సవం ముగిసింది. ఈ సంవతసర్రం లక్షలాది మంది భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి భక్తులకు తాగునీటి సౌకర్యం, వసతి తదితర విషయాలలో సమర్ధవంతంగా సౌకర్యాల కల్పనకు కృషి చేశారు. ప్రధానంగా శింగనమల మండల నియోజకవర్గ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, భర్త రాష్ట్ర విద్యా పాఠశాల పర్యవేక్షణ కమిటీ సీఈఓ ఆలూరు సాంబ శివారెడ్డి నేతృత్వంలో గూగూడులో పర్యటించి ఉత్సవ నిర్వహణ తోపాటు ఉత్సవంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సమర్ధవం తంగానిర్వ హించడానికి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికార యంత్రాంగాన్ని సమీక్షించి గూగూడు ఉత్సవాలలో తమదైన శైలిలో శ్రమించారు. శాంతిభద్రతల విషయానికిస్తే జిల్లాఎస్పీ పక్కీరప్ప నాలుగు రోజుల ముందే గూగూడు లో పర్యటించి శాంతి భద్రతల విషయంలో కింది స్థాయి అధికారులకు తగు ఆదే శాలు ఇచిచ సమర్ధ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. దీంతో ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. ఉత్సవం తర్వాత మూడు రోజుల తర్వాత స్వామి వారికి చివరి దర్శనం భక్తులకు చేసి ఉత్సవాలు పూర్తిగా ముగిసినట్లు ప్రకటించారు.

తుంగభద్రకు మళ్లీ వరద.... - 1.41 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల

బళ్లారి, ఆగస్టు09, ప్రభాతవార్త ; తుంగభద్ర జలాశయంలో మళ్లీ వరద పోటెత్తింది. ఆదివారం ఉదయం టీబీ డ్యాంకు చెందిన 33 గేట్లను ఎత్తి 1,41,891 క్యూసెక్కుల నీటిని నదిలోకి వదిలారు. అంతే ప్రమాణంలో జలాశయానికి ఇన్‌ఫ్లో వస్తుండడంతో దిగువకు లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని నదిలోకి వదలడంతో తుంగభద్ర పరివాహక ప్రాంతంలో ప్రమాద హెచ్చరికలు టీబీ బోర్డు అధికారులు జిల్లా యంత్రాంగానికి తెలుపుతూ సూచన చేసింది. దీంతో తుంగభద్ర నదిపై నిర్మించిన కంప్లీ-గంగావతి రహదారి వంతెన తుంగభద్ర జలాల్లో ముంపుకు గురయ్యింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు పోలీసులు నిలిపివేశారు.

విశ్వవిఖ్యాత పర్యాటక స్థలమైన హంపీలో స్నానఘట్టంతో పాటు నదీ సమీపంలో ఉన్న వివిధ ధార్మిక మంటపాలతో పాటు పురంధరదాసు మంటపం, కోదండరామస్వామి ఆలయం తదితర స్మారకాలు ముంపుకు గురయ్యాయి. నది వద్దకు హంపీ వీక్షణకు వచ్చిన పర్యాటకుల్ని వెళ్లకుండా కట్టుదిట్టమైన పోలీసు బందో బస్తు ఏర్పాటు చేయడం కనిపించింది. హంపీలోని పలు పురాతన స్మారకాలు రెండోసార

06ATP09.qxd:06ATP09.qxd 10/08/22 11:33 PM Page 1

బాదుడే బాదుడు కార్యక్రమం

అనంతపురం అర్బన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలకు మేర అనంతపురం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి సూచనల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జ్ గోపాల్‌గౌడ్ హ్యూ మన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు చంటి తెలుగుయువత రాష్ట్ర అధికారప్ర తినిధి బంగి నాగ ఆధ్వర్యంలో బాధుడే బాదుడు కార్యక్రమం. నారాలోకేష్‌కాలనీ, సుశీలరెడ్డి కాలనీ, రామకృష్ణ కాలనీ నందు జరిగింది. ఈ సందర్భంగా ప్రజలందరూ అధిక ధరలతో ఆకలి కేకలతో అలమటిస్తుంటే ఈ మైయస్‌ఆర్‌సిపి ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని ఇక్కడ ప్రజలందరూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ రోడ్లుగానీ కరెంటు సౌకర్యంగాని తాగడానికి మంచి నీరు గాని లేవని ప్రజలంతా వాగిపోతున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతి థిగా జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ యాదవ్, కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ నారాయణ స్వామి యాదవ్, నగర అధ్య క్షులు మారుతి కుమార్ గౌడ, క్లస్టర్, రాష్ట్ర తెలుగు యువత నాయకులు కూచి హరి, రైతు సంఘం నాయకులు రఘు, కార్యదర్శి అనంతపురం జిల్లా బిసి సెల్ కార్యదర్శి గంగవరం బుజ్జి, అనంతపూర్ టిఎన్టిసి అధ్యక్షులు పూల బాషా, రాం బాబు తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి సిరిశాల రాం బాబు, శ్రీకాంత్ సున్నం శ్రీనివాసులు నాగారజు, మారుతి గౌడ్ సురేంద్ర శంకర్ టిడిపి నాయకులు, మాజీ వార్డు నెంబర రమణ కృష్ణ మల్లికార్జున కేశవ తదితరులు పాల్గొన్నారు.

బాదుడే బాదుడే కార్యక్రమంలో టీడీపీ నేతలు

2024లో జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపించడమే బిజెపి లక్ష్యం

- యువ సంఘర్షణ యాత్రలో బిజపి నాయకులు

అనంతపురం అర్బన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో భారతీయ జనతా యువమోర్చ జిల్లా అధ్యక్షులు అశోక్‌రెడ్డి అధ్యక్షతన బైక్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. యువత ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ కూడా వదల కుండా నిరుద్యోగులను రోడ్డున పడేశారన్నారు. నిరుద్యోగులను మోసం చేసిన వైసీపీ ప్రభుత్వం తీరును ఎండగడుతూ ఆగస్టు రెండవ తేది తిరుపతిలో యువ సంఘర్షణ యాత్ర పేరుతో బైక్‌ర్యాలీ ప్రారంభమైంద న్నారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఈ యాత్ర రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా భారీగా నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్రమోహన్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు చిరంజీ విరెడ్డి, రమేష్ నాయుడు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు పాల్గొన్నా రు. ఈ యాత్ర కలెక్టర్ ఆఫీసు నుంచి పాతూరు నీలం టాకీస్ మీదుగా శ్రీకంఠ సర్కిల్, టవర్ క్లాక్ సప్తగిరి సర్కిల్ మీదుగా విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నేతలు

ఘనంగా ఏఐఎస్ఎ ఆవిర్భావ దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఏఐఎస్ఎ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని అనంతపురం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎ రాష్ట్ర కమిటీ సభ్య రాలు ప్రతిభా భారతి జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ ఆలం మాట్లా డుతూ.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోషియేషన్ 1990 ఆగస్టు 9న స్థాపించ బడిందన్నారు. విద్య ప్రైవేటీకరణ, వ్యాపారీకరణపై ఆధారపడిన నయా ఉదారవాద విద్యా విధానానిఇక వ్యతిరేకంగా, ఫీజు పెంపుదల, సీట్ల కోత, ప్రైవేటీకరణ, ఉపాధి అవకా శాల తగ్గింపుకు వ్యతిరేకంగా, ప్రభు త్వ-ప్రైవేట్ భాగ స్వామ్యంతో పేరుతో ఉన్నత విద్యను విక్రయించడానికి వ్యతిరేకంగా, ఉన్నత విద్యలో విదేశీ ప్రత్యక్ష పెట్టు బడులు, అలాగే ప్రత్యేకించి ప్రైవేట్ విశ్వ విద్యాలయాలు, విదేశీ విశ్వ విద్యాలయాల బిల్లుల ద్వారా ఉన్నత విద్యను ప్రైవేటీకరించే ఇతర ప్రయత్నాలను వ్యతిరేకించడం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ నాయకులు పవన్ కళ్యాణ్, రాజు, శాంతకుమార్, పవ న్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న నాయకులు

గిరిజనుల బాంధవులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి రవికుమార్ నాయక్

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

గిరిజన జీవితాల్లో వెలుగును ఇచ్చినటువంటి వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్‌సిపి జిల్లా కార్యదర్శి రవికుమార్ నాయక్ పేర్కొన్నారు. ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవం సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గిరిజనులకు అన్ని రంగాల్లో న్యాయం చేకూరిందని, గిరిజనులు ఎన్నో ఏళ్లుగా సాగు చేస్తున్నటువంటి అటవీ భూములను ఆర్ఓఎఫ్ఆర్ ద్వారా పట్టాలు ఇచ్చి వారిని అన్ని రంగాల్లోకి అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఆది వాసులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ముఖ్యంగా యువత విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందగలమని ఆయన పేర్కొన్నారు. సచివాలయం ద్వారా ప్రజలకు నేరుగా పథకాలు అందిస్తూ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా బాంధవుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు.

మాట్లాడుతున్న రవికుమార్ నాయక్

బిసినాయకుడుపై కుట్రలకు తెగబడుతున్న అగ్రకుల మీడియా కుట్రను తిప్పికొట్టాలి - ఆర్ఇఎఫ్ నేతలు హెచ్.రామచంద్ర

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఇప్పుడిప్పుడే రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతున్న బిసి సామాజిక వర్గానికి చెందిన (కురుబ) ఎంపి గోరంట్ల మాధవ్‌పై రాజకీయంగా దెబ్బ తీసేం దుకు అగ్రకుల మీడియా కంకణం కట్టుకున్నట్టుగా ఉంది. బిసి నాయకుడు అయిన ఎంపి గోరంట్ల మాధవ్ వ్యక్తిగత విషయాలపై కన్నేసిన కుల మీడియా బాధితులు నుంచి ఎలాంటి కంప్లైంట్ లేకపోయినా ఈ నీచమైన కుట్రలకు తెరలేపిందని అగ్రకుల మీడియా అని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్టేట్ ప్రెసిఎంట్ డా.హెచ్.రామచంద్ర పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా వారు సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లా డుతూ.. హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ విషయంలో నిజానిజాలు తెలియ కుండా ఇష్టారీ తిన వ్యక్తిత్వ విషయాల మీద చేస్తున్న దుష్ప్రచారం కొందరు రాజకీయంగా దెబ్బకొట్టడానికి కుట్ర చేసి ఎంపి గోరంట్ల మాధవ్‌ను ఇరికిచడా న్ని ఖండిస్తు న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈఎఫ్ రా ష్ట్ర గౌరవాధ్యక్షులు వలకొండ రామకృష్ణ, జిల్లా గౌరవాధ్యక్షులు కోటిమల్లేసు, ఆర్ఇఎఫ్ సలహాదా రుడు బుల్లె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఇఎఫ్ నేతలు

పామిడి మోహరం వేడుకల్లో అపశృతి

- అగ్నిగుండ ప్రవేశ సమయంలో అదుపుతప్పి కిందపడ్డ స్వామి

పామిడి, ఆగస్టు 09 ప్రభాతవార్త

పట్టణంలోని ఆముదాలవీధిలో మోహరం పండుగను పురస్కరించుకుని మంగళవారం జరిగిన పెద్దసరిగెత్తు వేడుకల్లో అపశృతి చోటుచేసుకుంది. పట్ట ణ ప్రజలు పెద్దసరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించగా ప్రత్యేకాలం కరణలో ముస్తామైన స్వాములు వేకువజామున పురువీధుల ఊరేగింపుకు ముందు పీర్లమకానం వద్ద అగ్నిగుండ ప్రవేశ సమయంలో అదుపుతప్పిన స్వామి వారు కిందపడటంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సంఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు కానీ స్వామి వారు కిందపడటం కారణంగా భవిష్యత్తులో ఏమైనా అరిష్టం జరుగుతుందా.. అంటూ ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన మోహరం పండుగ పెద్దసరిగెత్తులో ఇలా ంటి అపశృతి చోటు చేసుకోవటం దురదృష్టకరమని పలువురు వాఖ్యా నిస్తుండటం గమనార్హం. తప్పెట, డప్పు వాయిద్యాలకు అనుగుణంగా యువ కులు నృత్యాలు చేయగా ప్రజలు స్వాముల వారిని దర్శించుకుని చక్కెర, బెల్లంను చదివిస్తూ తమ మొక్కుబడులను సమర్పించుకున్నారు.

పీర్లమకానం ముందు అగ్నిగుండ ప్రవేశ సమయంలో కిందపడ్డ స్వామి

ఎస్టీలపైన దాడిచేసిన వారిపై కేసు నమోదు చేయండి

- బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతం

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో ఎస్టీలపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేయాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నా రు. మంగళవారం మండల పరి ధిలోని గురుగుంట్ల గ్రామంలో ఎరుకుల నాగార్జున కుటుంబాన్ని ఆయన పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. న్యాయం జరిగే వరకు ఎస్టీ కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన పేర్కొ న్నారు. గ్రామంలో ఎస్టీలకు రక్షణ కల్పిం చాలని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కావేటి ఉమా మహేశ్వరి డిమాండ్ చేశారు. వారి వెంట ఏపి ఎరుకుల సంఘం అధ్యక్షులు సాకే చిరంజీవి, ముసలన్న, మాల మహానాడు కె.వి.సుందరం, దళిత హక్కుల సంఘం రేకుల కుంట రామాంజినేయులు, జెఎసి నాయకులు మీసాల రామాంజినేయులు, రామకృష్ణ, గంగాధర్, గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.

బాధితులతో మాట్లాడుతున్న సాకే హరి

ముగిసిన మొహరం ఉత్సవాలు

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

గత 10 రోజులుగా జరుగుతున్న మొహరం ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. అత్యంత వైభవంగా పెద్ద ఎత్తున పిల్లలు, యువత మొహరం ఉత్సవంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో మండల పరిధిలోని గురు గుంట్ల, చిన్న జలాలపురం, గోవిం దరాయునిపేట, సోదన పల్లి, తరిమెల గ్రామాల్లో మొహరం ఉత్సవాలను ప్రజలు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. మంగళవారం మొహరం చివరి రోజు జల్దికి తరలి వెళ్లాయి.

జలదికి తరలివెళ్తున్న పీర్లు

మాజీ కార్పోరేటర్‌ను పరామర్శించిన తెలుగు దేశం పార్టీ నేతలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

మాజీ కార్పోరేటర్, తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకదారు వెంకటకృష్ణ అస్వస్థతకు గురయ్యారు. అనంతపురం నగరంలోని పావని ఆసుప్తరిలో చికిత్స పొందుతుండగా తెలుగు దేశం పార్టీ నేతలు పోతుల లక్ష్మినరసింహులు, తూముచెర్ల బాబా ఫకృద్దీన్, చెరుకు తోట పవన్‌లు పరామర్శించారు.

వంకదారు వెంకట కృష్ణను పరామర్శిస్తున్న టీడీపీ నాయకులు

వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల పాటి శాపంగా మారింది

- బిజెపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి

రాప్తాడు, ఆగస్టు 9 ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా బిజెవైయం చేపడుతున్న యువ సంఘర్షణ బైక్ ర్యాలీ మంగళవారం రాప్తాడు మండల కేంద్రం నందు బిజేవైయం యువ మోర్చా గోర్ల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు బిజేపి నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, సందిరెడ్డి శ్రీనివాసులు, వెంకటేశ్వరరెడ్డి లు హాజరయ్యారు. వీరికి స్థానిక బిజేపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భ ంగా వారు మా ట్లాడారు. యువమోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న బైక్ ర్యాలీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాల మీద ఆగస్టు 2న తిరుపతిలో ప్రారంభమైన 21వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలను కలుపుతూ ర్యాలీ నిర్వహిస్తోందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట పెను శాపంగా మారిందన్నారు. 2019 ఎన్నికలకు మందు జగన్ చేపట్టిన పాదయాత్రలో రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీలను పట్టించుకోలేదున్నారు. రాష్ట్రం వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండు న్నర లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తి చేయాలని కోరారు. అదే విధంగా ప్రభుత్వం చేరతగాని తనం వల్ల రాష్ట్రంలో నిత్యం జ్జమిళ మీద అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు,. నవరత్నాలు పేరుతో మోసం చేస్తున్న జగన్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్య క్రమంలో అంబటి సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, జిల్లా ఉపాధ్యక్షుడు జింకా చంద్రశేఖర్, గుండా పుల్లయ్య, రవితేజ, శంకర చంద్రశేఖర్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి ఆదిశేషరెడ్డి, మండల అధ్యక్షుడు ధనుంజయ నాయుడు పోతులయ్య, చెన్నకేశవులు, వెంకటరాముడు, చిట్టా రామకృష్ణ వెంకకట నారాయణ, గోపాల్, కొనప్ప తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో బిజెపి శ్రేణులు

ధర్మవరం నియోజకవర్గం రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ పనితీరులో అన్ని వర్గాలు నష్టపోతున్నారు

- బిజెవైఎం యువమోర్చ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్

అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తీసుకుంటున్న నిర్ణయాల వల్ల రాష్ట్రంలోని అన్ని వర్గాల నష్టపోయాయని బిజెవైఎం యువమోర్చరాష్ట్ర అధ్యక్షులు సురేంద్రమోహన్ తెలిపారు. ఈ నెల 2న తిరుపతిలో ప్రారంభమైన బిజెవైఎం ఆధ్వర్యంలోచేపట్టిన బైక్ ర్యాలీ మంగళవారం ధర్మవరం పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్య నారాయణ ఆదేశాల మేరకు స్థానిక బిజెపి నాయకులు స్థానిక ఎర్ర గుంట్ల సర్కిల్ వద్ద బిజెవైఎం నాయకులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని పలు సర్కిళ్ల ద్వారా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సురేంద్రమోహన్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువత యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి రాగానే నిరుద్యోగులను నట్టేట మ ఉంచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న రెండున్నర లక్షల ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయడంతోపాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మహిళలకు శాంతి భద్రలు కరువయ్యాయని, కేంద్ర పథ కాలను రాష్ట్ర పథకాలుగా ప్రచారంచే సుకుంటూ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని కూడా సకాలంలో ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం జోక్యంతో ఈ రెండు నెలలకు ఉచిత బియ్యాన్ని రాష్ట్ర ప్రభు త్వం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీ ష్‌కు మార్, నాయకులు గొట్టూ రు చంద్ర, రమేష్‌రెడ్డి, రవితే జరెడ్డి, రాప్తాడు రాము, నిరంజన్‌కుమార్ యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బిజెవైఎం నాయకులు

ఘనంగా వై.యస్.ఆర్.పార్టీ నాయకుడు పి.ప్రకాష్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ఆత్మకూరు, ఆగష్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.యాలేరు గ్రామానికి చెందిన వైస్ఆర్ పార్టీ నాయకుడు పి.ప్రకాష్‌రెడ్డి పుట్టిన రో జు వేడుకలు గ్రామ సర్పంచ్ ఆరోగ్యం రెడ్డి, అతికిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా అతికిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టాల్లో వుండే వారికి తన వంతుగా సహాయం చేస్తూ, గ్రామాభివృద్ధికి తోడ్పాడుతున్నాడని కొనియాడారు.గ్రామంలోని వై.ఎస్.ఆర్ విగ్రహం వద్ద ప్రకాష్‌రెడ్డి అనుచరులు కేక్ కటాచేసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తూన్న వై.యస్.ఆర్ కార్యకర్తలు

టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలకు జట్ల ఎంపిక

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఏలూరులో ఈ నెల 26, 27, 28 తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ పోటీలకు బాలురు, బాలికల జట్లు చెరో 14 మంది చొప్పున క్రీడాకారులను ఎంపిక చేసినట్లు టెన్నిస్‌బాల్ క్రికెట్ అసోషియేషన్ సెక్రెటరీ పి.అన్వర్‌బాషా తెలిపారు. మంగళవారం బిఎన్ఆర్ క్రీడా మైదానంలో ఈ ఎంపిక నిర్వహించారు.

ప్రభుత్వ విద్యా రంగ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి

- ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు విపి సాను

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో అఖిల భారత జాతా తమిళనాడు నుంచి 9వ రోజుకు అనంతపురం చేరుకుని ఉదయం ఆర్ట్స్ కళాశాల నుంచి బస్సు యాత్రకు ముందర బైక్ ర్యాలీగా వెళ్లి పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సుకి జిల్లా కార్యదర్శి సూర్యచంద్రయాదవ్ అధ్యక్షత వహించగా నాయకులు ప్రసంగిం చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు విసి సాను మాట్లాడుతూ.. విద్యను కాపాడు కుందాం.. రాజ్యాంగాన్ని పరిరక్షిం చుకుందాం.. దేశాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఐదు జాతాలు 29 రాష్ట్రాలు పర్యటిస్తూ విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పోరాటాన్ని రూపొందించే దిశగా జాతా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో జాతీయ ఉపాధ్యక్షులు రమేష్, రాష్ట్ర అధ్యక్షులు, కార్యదర్శి ప్రసన్న, అశోక్, కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి వాసుదేవ్‌రెడ్డి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్, కో కన్వీనర్ నాగార్జి, ప్రణీత, జిల్లా అధ్యక్షులు పరమేష్, నాయకులు సంజీవ్, రిషి, గిరి, విజయ్, అశోక్, ఉపేంద్ర, వీరు యాదవ్, సతీష్, అనిల్, విష్ణు, సెంట్రల్ యూనివర్శిటీ, శ్రీకృష్ణదేవరాయ యూని వర్సిటీ, ఎస్ఎస్‌బిఎన్ ఆర్ట్స్ కళాశాల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తూన్న వై.యస్.ఆర్ కార్యకర్తలు

నేడు కొడిమి జర్నలిస్టు కాలనీ తారు రోడ్డు పనులకు భూమి పూజ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టు డెవలప్‌మెంట్ సొసైటీ ఎపిజెడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10 గంటలకు కొడిమి జర్నలిస్టు కాలనీలో బీటి తారు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ కుమారినాగలక్ష్మి సెల్వరాజన్‌లు విచ్చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు పంచాయితీ రాజ్ శాఖ ఎస్ఇ భాగ్యరాజ్, ఆర్డిఓ మధుసూధన్, అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్న లిస్టు యూనియన్ మచ్చా రామలింగారెడ్డి, తహశీల్దారు శ్రీధర్‌మూర్తి తదిత రులు పాల్గొంటారన్నారు.

బికె పార్థసారథిని కలిసిన క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు

అనంతపురం అర్బన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బికె.పార్థసారథిని టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా ఇటీవల నూతనం గాఎంపికైన ఈటె స్వామి దాసు మంగళవారం మర్యాద పూర్వకంగాకలిశారు. అనంతపురంలోని ఆయన నివాసంలో పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. తేదేపా హయాంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు క్రైస్తవులకు ఇస్తున్న దుల్హాన్ పథకాన్ని ప్రస్తుతం జగన్ ప్రభుత్వం రద్దు చేయడం బాధాకరమని, క్రైస్తవులకు పెళ్లికానుక 50వేలు ఇవ్వక పోవడాన్ని విచారకం మన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు మొజెసు, దాస్, బైబిల్ మిషన్ పాస్టర్ ఈటె దినకర్, వి.మనషే తదితరులు పాల్గొ న్నారు.

మహేష్‌బాబు జన్మదినం సందర్భంగా అన్నదానం

అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 09, ప్రభాతవార్త బ్యూరో

ప్రముఖ సినీ హీరో మహేష్ బాబు 47వ జన్మదినం సందర్భ ంగా ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మహేష్‌బాబు అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమ అభిమాన హీరో తెరమీదే కాకుండా నిజజీవితంలోనూ, సమాజం పట్ల బాధ్యతగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని, ముఖ్య ంగా రేయిన్‌బో ఆసుపత్రి ద్వారా ఎంతో మందికి గుండె ఆపరేషన్లు చేయిం చడంతో పాటు, గుంటూరు జిల్లాలోని కొన్ని గ్రామాలను దత్తతతీ సుకొని అభివృద్ధి చేస్తూ నిజజీవితంలో కూడా శ్రీమంతుడు అయ్యాడన్నారు. ఆయన స్ఫూర్తితో తాము కూడా ఇతోదికంగా సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని మహేష్ అభిమానులు తేజ యాదవ్, మడకశిర ఫణి యాదవ్, శ్రీనాథ్, మూర్తి, సాయిట్రస్ట్ ప్రసిడెంట్ వై.విజయసాయి కుమార్, ట్రస్ట్ సిబ్బంది నారాయణ నాయక్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆదివాసుల హక్కులను ప్రభుత్వాలు కాపాడాలి

అనంతపురం రూరల్, ఆగస్టు 09 ప్రభాతవార్త:

దేశంలోని గిరిజన ఆదివాసుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని అనంత రూరల్ మండల ఎంపిపి గుజ్జల వరలక్ష్మి పేర్కొన్నా రు.మంగళవారం ప్రపంచ గిరిజన ఆది వాసి దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో గిరిజన ఆదివాసుల హక్కులు నానాటీకి హరించుకుపోవడం జరుగుతున్నాయని కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఆదివాసుల హక్కులను కాపాడాలని ఆమె కోరారు.

ఎంపిపి గుజ్జల వరలక్ష్మి

గిరిజన ఆదివాసుల హక్కులను ప్రభుత్వాలు కాపాడాలి

అనంతపురం రూరల్, ఆగస్టు09ప్రభాతవార్త:

దేశంలోని గిరిజన ఆదివా సుల హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాపాడాలని వైకా పా రూరల్ మండల ఎస్టీ సెల్ నాయకుడు రమావత్ పరమేష్ నాయక్ తెలిపారు. మంగళవారం ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గిరిజన ఆదివా సుల హక్కులు నానాటీకి హరించుకుపోవడం జరు గుతున్నా